## క్లుప్తంగా

### కూర్మ గ్రామాన్ని సందర్శించిన ఎమ్మెల్యే



పౌర్ణిమ పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

హిరమండలం: మండలంలోని కిట్టాలపాడు పంచాయతీ కూర్మ (వైదిక) గ్రామాన్ని ఎమ్మెల్యే రెడ్డి శాంతి మంగళవారం రాత్రి సందర్శించారు. అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం (ఇస్కాన్) ఆధ్వర్యంలో పౌర్ణిమ సందర్భంగా నిర్వహించే ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ఉన్నారు

### భక్తిశ్రద్ధలతో లక్ష కుంకుమార్చన



కుంకుమ పూజల్లో పాల్గొన్న మహిళలు

కొత్తూరు: మండంలోని గూనభద్ర ఆర్‌ఆర్ కాలనీలోని వనమహాలక్ష్మి దేవి ఆలయ ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా మూడో రోజు మంగళవారం లక్ష కుంకుమ పూజలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రతిష్ఠ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.

### 17 మద్యం బాటిళ్ల స్వాధీనం

పాతపట్నం: మండలంలోని కొదూరులో అదే గ్రామానికి చెందిన జన్ని కుమారస్వామి వద్ద ఒడిశాకు చెందిన 17 మద్యం బాటిళ్లు స్థానిక పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం ఒడిశా నుంచి అక్రమంగా తీసుకువస్తుండగా పట్టుబడ్డాడు. వీటి విలువ రూ.4,050 ఉంటుందని, అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కామేశ్వరరావు తెలిపారు.

### 'మాకు తెలియకుండా అప్పు చేశారు'

ఎల్.ఎన్.పేట: తమకు తెలియకుండానే సంఘం సభ్యుల పేరుతో స్త్రీనిధి రుణాలు తీసుకున్నారని ధనకువాడ గ్రామానికి చెందిన శ్రీవీర మణికంఠ స్వయం శక్తి సంఘం సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం వైకేపీ ఏపీఎం ఎస్.రవిరాజ్‌కు వినతి పత్రం అందించారు. సీఎఫ్ బి.హేమలత తమ పేరుతో స్త్రీనిధి అప్పులు రూ.3.50 లక్షలు బ్యాంకు నుంచి తీసుకున్నారని సభ్యులు ఆరోపించారు. సకాలంలో బ్యాంకులకు చెల్లించక పోవటంతో అధికారులు ఒత్తిడి చేస్తున్నారని, చేయని అప్పుకు వడ్డీతో సహా ఎలా తీర్చాలని వాపోయారు. ఈ విషయమై ఏపీఎం రవిరాజ్ సీఎఫ్‌ను పిలిపించి విచారణ చేశారు. డబ్బులు తీసుకోవటం వాస్తవమే అని, వీటిని అదే సంఘంలోని అంపోలు గీతతో పాటు మరో ఇద్దరు సభ్యులకు అప్పుగా ఇచ్చామన్నారు. అప్పు వడ్డీతో సహా చెల్లించే బాధ్యత తమదేనని అంపోలు గీత, మరో ఇద్దరు సభ్యులు ఏపీఎం సమక్షంలోనే అంగీకరించి తీర్మానం చేశారు.

### ఉత్సాహంగా బల ప్రదర్శన పోటీలు



వెయిట్ లిఫ్టింగ్ పోటీల విజేత గోవిందరావు

సారవకోట: మండలంలోని వడ్డినవలసలో మంగళవారం ఇప్పిలి గణపతిరావు మాస్టారు జ్ఞాపకార్థం జిల్లా స్థాయి బల ప్రదర్శన పోటీలు నిర్వహించారు. త్రినాథ స్వామి ఆలయ వార్షికోత్సవంలో భాగంగా ఈ పోటీలు నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి మహిళలు, బాలికలు, యువకులు హాజరయ్యారు. 80 కిలోల విసురు గుండు పోటీల్లో ఒప్పంగి గ్రామానికి చెందిన గేదెల సత్యనారాయణ ప్రథమ, ఆవల వసంతరావు ద్వితీయ బహుమతి పొందారు. 100 కిలోల సంగిడి పోటీలలో గేదెల సత్యనారాయణ, ఆవల గోవిందరావు ప్రథమ, ద్వితీయ బహుమతులు పొందారు. పురుషుల వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ఆవల గోవిందరావు ప్రథమ, ముద్దాడ తరుణ్ కుమార్ ద్వితీయ స్థానంలో, మహిళల విభాగంలో 95 కిలోలు ఎత్తి సీహెచ్ రాజ్యలక్ష్మి ప్రథమ, 90 కిలోలు ఎత్తి గుజ్జల వర్షిత, 60 కిలోలు ఎత్తి హేమశ్రీలు ద్వితీయ, తృతీయ స్థానాలు పొందారు. వెయిట్ లిఫ్టింగ్ పోటీలను పీడీ ఈశ్వరరావు, పవర్ వెయిట్ లిఫ్టింగ్ గౌరవ అధ్యక్షుడు బి.తిరుపతిరావుల సమక్షంలో నిర్వహించారు. బలప్రదర్శన పోటీల్లో విజేతలకు ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు, వైఎస్సార్ పార్టీ నాయకులు మెండ రాంబాబు, చిన్నాల వెంకట సత్యనారాయణలు బహుమతులు అందించారు. నిర్వాహకులు ఇప్పిలి ఆంజనేయ ప్రసాద్, ఇప్పిలి రవి, వేణులతో పాటు సర్పంచ్‌లు గొంటి లక్ష్మణరావు, చిన్నబాబు, సింహాచలం, వైఎస్సార్‌సీపీ నాయకులు బొడ్డేపల్లి సుధాకరరావు, ఎస్.మురళి, కత్తిరి అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

### సనాతన ధర్మం గొప్పది

సారవకోట: సనాతన ధర్మాన్ని రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ప్రవచనకర్త లమ్మత మధుబాబు అన్నారు. మంగళవారం పౌర్ణమి పురస్కరించుకుని కిన్నెరవాడలోని పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆలయ అర్చకులు కొరపాక సిద్దయ్య స్వామి ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక సంత్సంగం నిర్వహించారు. అన్ని ధర్మాల కంటే హిందూ ధర్మం గొప్పదన్నారు.

రేపటికి ముందడుగు



నరసన్నపేట: ఇందిరానగర్‌లో శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్న మహిళలు



హిరమండలం: వైకేపీ కార్యాలయంలో మాట్లాడుతున్న ఆదిత్య కళాశాల ప్రొఫెసర్ బోర బలరాం

# మహిళల అభివృద్ధే దేశాభివృద్ధి



సరుబుజ్జిలి: వివిధ రంగాల్లో ప్రతిభావంతులను సత్కరిస్తున్న వైకేపీ సిబ్బంది



నరసన్నపేట: ఉర్లాం హైస్కూల్లో సత్కారం పొందిన మహిళా ఉపాధ్యాయులు

ఈ నెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని నరసన్నపేట, పాతపట్నం, ఆమదాలవలస నియోజకవర్గాల్లోని పలుచోట్ల మంగళవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయులు, వివిధ రంగాల్లో ప్రతిభావంతులను సత్కరించారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని పలువురు వక్తలు అన్నారు. ఆటపాటలతో సందడి చేశారు. కేకులు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



పొందూరు: గూనానపేట ప్రాథమిక పాఠశాలలో వివిధ రంగాల్లో స్త్రీ పాత్రలను తెలియజేస్తున్న వేషధారణ

### వైభవంగా కల్యాణోత్సవం



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

హిరమండలం: మండలంలోని సుభలయ మెట్ట(తపోగిరి)పై గల శ్రీదేవిభూదేవి సహిత వేంకటేశ్వరస్వామి డోలోత్సవాల్లో భాగంగా స్వామివారి కల్యాణోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్వామివారి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలతో అలంకరించారు. సోమవారం అర్ధరాత్రి కామదహనోత్సవం నిర్వహించినట్లు ఆలయ అర్చకులు బృందావన పండా తెలిపారు. మంగళవారం సాయంత్రం హిరమండలంలో స్వామివారి ఉత్సవమూర్తులను తిరువీధి నిర్వహించారు.

**నేడు చక్రతీర్థ స్నానాలు**

డోలోత్సవాల్లో భాగంగా బుధవారం వేంకటేశ్వరస్వామి చక్రతీర్థ స్నానాలు సమీపంలోని వంశధార నదిలో నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులకు అన్నప్రసాదాలు అందజేస్తామన్నారు.

# అంకిత భావంతో పనిచేస్తా



ధర్మాన కృష్ణచైతన్యను సత్కరిస్తున్న ఎంపీపీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు

- వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జోనల్ ఇన్‌చార్జి ధర్మాన కృష్ణచైతన్య

నరసన్నపేట: వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జోనల్ ఇన్‌చార్జిగా తనను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నియమించినందుకు ఆనందంగా ఉందని పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య అన్నారు. నరసన్నపేటలోని పార్టీ కార్యాలయం వద్ద కృష్ణచైతన్యను మంగళవారం పలువురు ఎంపీపీలు, పార్టీ నాయకులు సత్కరించారు. ఈ సందర్భంగా కృష్ణచైతన్య మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలను అంకిత భావంతో నిర్వహిస్తానని, పార్టీ అభివృద్ధికి, బీసీల ఐక్యతకు కృషి చేస్తానన్నారు. ఇప్పటికే బీసీలకు సీఎం జగన్ ఎంతో గుర్తింపు తీసుకువచ్చారన్నారు. పార్టీ బీసీ సెల్ జోనల్ (శ్రీకాకుళం, మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల) ఇన్‌చార్జి పదవి కల్పించిన పార్టీ రాష్ట్ర స్థాయి నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సత్కరించిన వారిలో నరసన్నపేట, జలుమూరు ఎంపీపీలు ఆరంగి మురళి, వాన గోపి, పార్టీ నాయకులు చింతు రామారావు, పంగ బావాజీ నాయుడు, చీపురు కృష్ణ, పొన్నాన దాలినాయుడు, రాజాపు అప్పన్న, చింత వెంకటరమణ ఉన్నారు.

### అరటి గెలల నీరాజనం

సారవకోట మండలం వడ్డినవలసలో గల త్రినాథస్వామి ఆలయ వార్షికోత్సవం పురస్కరించుకుని భక్తులు ఆలయ ప్రాంగణంలో 562 అరటి గెలలు వేలాడదీశారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి మొక్కులు తీర్చుకున్నారు.

- సారవకోట



## పార్టీ బలోపేతానికి మరింత కృషి

- వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జి చింతాడ రవికుమార్



మాట్లాడుతున్న చింతాడ రవికుమార్

ఆమదాలవలస: వైఎస్సార్‌సీపీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని పార్టీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జిగా నియమితులైన ఆమదాలవలసకు చెందిన పార్టీ నాయకుడు చింతాడ రవికుమార్ అన్నారు. పట్టణంలోని జగనన్న ప్రజాసేవా కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. తనకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అప్పగించిన పనిని పూర్తిబాధ్యతగా నిర్వహిస్తానన్నారు. పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రచారం చేస్తానన్నారు. సీఎం జగన్ అందిస్తున్న సుపరిపాలన ప్రజల్లోకి తీసుకెళ్తానన్నారు. తనకు ఈ బాధ్యత అప్పగించినందుకు సీఎం జగన్‌కు, ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డికి, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డికి, టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డికి, రీజనల్ కో ఆర్డినేటర్ బొత్స సత్యనారాయణకు, పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్‌కు, రెవెన్యూ శాఖామంత్రి ధర్మాన ప్రసాదరావుకు, మంత్రి సీదిరి అప్పలరాజుకు, జిల్లా, నియోజకవర్గ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు రవికుమార్‌కు అభినందనలు తెలిపారు.

### సైబర్ నేరాలపై అప్రమత్తం

సరుబుజ్జిలి: సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఎఫ్ఎల్ మోటివేటర్ సి.హెచ్.వెంకటేష్ తెలిపారు. మండలంలోని విజయరాంపురం గ్రామంలో మంగళవారం యూనియన్ బ్యాంకు, ఎస్ఎస్‌టీ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు.

### పెంగువాడలో జీడితోట దగ్ధం



కాలిపోయిన జీడితోట

మెళియాపుట్టి: మండలంలోని పెంగువాడలో మంగళవారం జరిగిన అగ్ని ప్రమాదంలో రెండు ఎకరాల జీడితోట దగ్ధమైంది. పెద్దబొంతు పోలయ్యకు చెందిన జీడితోటలో ఉదయం ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో స్థానికులు ఆర్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకుండా పోయింది. అధికారులు పరిశీలించి ఆదుకోవాలని బాధిత రైతు కోరుతున్నారు.



పోలాకి: మండల కేంద్రంలో ప్రచారం నిర్వహిస్తున్న బీసీ సెల్ జోనల్ ఇన్‌చార్జి ధర్మాన కృష్ణచైతన్య, తదితరులు



ఆమదాలవలస: పట్టణంలో ప్రచారం చేస్తున్న స్పీకర్ సతీమణి, తొగరాం సర్పంచ్ తమ్మినేని వాణీసీతారాం

# జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

ఉత్తరాంధ్ర పట్టభద్రుల వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మొదటిప్రాధాన్యత ఓటు వేయాలని పార్టీ నాయకులు కోరారు. నరసన్నపేట, పాతపట్నం, ఆమదాలవలస నియోజకవర్గాల్లోన్ని అన్ని మండలాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. పట్టభద్రులను కలిసి సీతంరాజుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అభివృద్ధికి పట్టం కట్టాలని కోరారు.

– సాక్షి నెట్‌వర్క్



పాతపట్నం: మండల కేంద్రంలో ఓటర్లకు కరపత్రాలు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



సారవకోట: కిమిడిలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



బూర్జ: మండల కేంద్రంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



జలుమూరు: చల్లవానిపేటలో ప్రచారం నిర్వహిస్తున్న ధర్మాన కృష్ణచైతన్య, పార్టీ నాయకులు



కొత్తూరు: బలదలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



హిరమండలం: చొర్లంగిలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఎల్.ఎన్.పేట: రావిచెంద్రిలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు